క్లుప్తంగా

పేదలకు అండగా ఉంటా

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



చేర్వాపూర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాకటౌన్: పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సోమవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వాపూర్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలను, అదేవిధంగా చెల్లాపూర్, చీకోడ్ గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానన్నారు. ప్రజలు తమకు ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా నిరంతరం పాటుపడుతున్నానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బాలేష్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

దుర్గమ్మ ఆలయ కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో కుల సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బైరవబట్ల చక్రధర్, ఉల్లెంగల ఏకానందం, అధ్యక్షుడిగా సుంకరి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులుగా పుప్పాల మహేందర్, వెలుగల రఘువీర్, తాటికొండ వేణు, బోయిని రాజు, కరెడ్ల మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము రవి, సంయుక్త కార్యదర్శులుగా నర్సిరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీశైలం, కోశాధికారిగా భిక్షపతి తదితరులను ఎన్నుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): హౌజింగ్‌బోర్డు కాలనీలో 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ పాండరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హౌజింగ్‌బోర్డు కాలనీ, నాయకమ్ నగర్, ఎన్సాన్‌పల్లిరోడ్డు, ప్రియదర్శినీనగర్, టీచర్స్‌కాలనీ, మేరిడియన్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయనశాస్త్ర విభాగ అధ్యాపకుడు బాల్‌రాజు, తెలుగు విభాగ అధ్యాపకుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని బూర్గుపల్లిలో గజ్వేల్ పట్టణంలోని బాలుర హబ్‌లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామంలోని పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణం, నర్సరీ, పల్లె ప్రకృతి వనంలో చెత్తచెదారంను తొలగించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రమేశ్‌బాబు, సాయికృష్ణ, స్వామి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి విజయభాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి రాజశేఖర్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రకు ఘనస్వాగతం

చేర్యాల(సిద్దిపేట): సీపీఎం చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి జనచైతన్య యాత్ర బృందం నాయకులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ యాత్రకు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి బీరయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నారాయణరెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ ఆగంరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

హుస్నాబాద్: బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్ డిమాండ్ చేశాడు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరాచారి, నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్, నవీన్, కుమారస్వామి, రాజు, సాయి తదితరులు ఉన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు



దుబ్బాక: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

దుబ్బాక: పోషక విలువలున్న పదార్థాలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి అన్నారు. పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం దుబ్బాక పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరు ధాన్యాలు, పోషకాహార వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను ప్రదర్శించారు. కార్యాలయం నుంచి పట్టణంలోని పుర వీధులు తిరుగతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, కౌన్సిలర్ దేవుని అలిత, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

నంగునూరు(సిద్దిపేట): గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పోషకాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. మండలంలోని బద్దిపడగ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, ఎంపీటీసీ జ్యోత్స్న, టీచర్లు విజయలక్ష్మి, రాజేశ్వరి, లలిత, శ్రీలత, సంగీత, విజయ తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు సంరక్షణకు పెద్దపీట

గజ్వేల్‌రూరల్: మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం గర్భిణులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చాడ నవీన, పాఠశాల హెచ్‌ఎం కరీమొద్దీన్, సీడీపీవో వెంకటరాజమ్మ, ఎంపీటీసీ ఆనందం, మెడికల్ ఆఫీసర్ ప్రణయ్ రాజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని రామవరం, కపూర్‌నాయక్‌తండా గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం చిరుధాన్యాలను ప్రదర్శించి వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జయ, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు పోషకాహారాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కపూర్‌నాయక్ తండా సర్పంచ్ భానోతు సంతోష్‌నాయక్, సూపర్‌వైజర్, టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): గర్భిణులు, చిన్నారులు తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని సర్పంచ్ బద్దిపడిగె లలితకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నర్సాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శారదతో కలిసి గర్భిణులకు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ శ్రీమతి, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవచ్చని సిద్దిపేట పట్టణంలోని కుషాల్‌నగర్ అంగన్‌వాడీ టీచర్ శారద అన్నారు. సిద్దిపేట పట్టణంలోని కుషాల్‌నగర్ అంగన్‌వాడీలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలను, కోడిగుడ్లను అందంగా అలంకరించారు.

కొముురవెల్లి(సిద్దిపేట): మనం రోజు తీసుకునే భోజనంతో పాటు చిరుధాన్యాలను కలిపి తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పావని అన్నారు. సోమవారం మండలంలోని కిష్టంపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారాలపై కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్లు రేణుక, అరుణ పంచాయతీ కార్యదర్శి మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): రామవరం అంగన్‌వాడీ కేంద్రంలో..



నంగునూరు(సిద్దిపేట): పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న స్వరూప



మద్దూరు(హుస్నాబాద్): మాట్లాడుతున్న సర్పంచ్ లలిత

పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో రూ.28లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్ కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యుడు గూడూరు బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనంలో సర్పంచ్, ఎంపీటీసీలకు కేటాయించిన సీట్లల్లో వారిని కూర్చొబెట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని పల్లెలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రేకులకుంట మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

దుబ్బాకటౌన్: దుబ్బాక శివారులోని రేకులకుంట మల్లికార్జునస్వామి ఆలయ హుండీని సోమవారం ఆలయ చైర్మన్ రొట్టె రమేశ్ పంతులు ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ మెదక్ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారావుల పర్యవేక్షణలో హుండీలను లెక్కించగా రూ.8,54,029లు ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు ఉన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ



అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని చాట్లపల్లి గ్రామంలో సర్పంచ్ నరేశ్‌గుప్తా ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, ఛత్రపతి శివాజీ, తెలంగాణ తల్లి విగ్రహాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధాన కూడలి వద్ద విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నామన్నారు. దేశ మహనీయులు విగ్రహాలతో నేటి తరం యువతకు చరిత్రపై అవగాహన కలుగుతుందన్నారు. అలాగే బస్టాండ్ నిర్మాణానికి కూడా భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కావ్య, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, యూత్ నాయకులు దుర్గయ్య, లింగం, దేశిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

రూ.240.84కోట్లతో 'గజ్వేల్–ప్రజ్ఞాపూర్' బడ్జెట్

ఆమోదం తెలిపిన పాలకవర్గం



సమావేశంలో కలెక్టర్, ఎఫ్‌డీసీ చైర్మన్ తదితరులు

గజ్వేల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.240.84కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో రూ.65.40కోట్లు మిగులు బడ్జెట్‌గా చూపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశానికి అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు బడ్జెట్‌కు సంబంధించిన వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం మున్సిపాలిటీకి సొంత ఆదాయ వనరుల ద్వారా రూ. 13.52 కోట్ల ఆదాయం సమకూరుతుందని, వివిధ గ్రాంట్ల ద్వారా రూ.227.32 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఇందులో గ్రీన్ బడ్జెట్ కింద రూ.1.45 కోట్లను కేటాయించారు. కొత్తగా విలీనమైన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 3వ వంతు నిధులను కేటాయించాలని నిర్ణయించారు. బడ్జెట్‌ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఫైజాన్ హైమద్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మిరుదొడ్డి(దుబ్బాక): సంస్కృతి సంప్రదాయాల పరంగా జరుపుకునే పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భూంపల్లి ఎస్‌ఐ గంగరాజు కోరారు. అక్బపేట–భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైన అనుమానాస్పదంగా తిరిగినట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలతో నిఘా పెంచినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

◆ **సర్పంచ్‌కు సన్మానం**

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దమ్మక్కపల్లి గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికవ్వడంపై సోమవారం సర్పంచ్ నీల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఎంపీటీసీ ఆరుట్ల లక్ష్మిలను ఎంపీపీ ర్యాగల్ల సుగుణ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

◆ **నేడు నాచగిరి హుండీ లెక్కింపు**

వర్గల్(గజ్వేల్): నాచగిరి లక్ష్మీనృసింహ క్షేత్రంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు హుండీ లెక్కింపు జరుగుతుందని ఆలయ సహాయ కమిషనర్ కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు. అందుకు తగు ఏర్పాట్లు చేశామన్నారు.

◆ **నెంటూరులో పశుగ్రాసం దగ్ధం**

వర్గల్(గజ్వేల్): వ్యవసాయ పొలం వద్ద నిల్వచేసిన పశుగ్రాసాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారు. ఈ ఘటన సోమవారం వర్గల్ మండలం నెంటూరులో జరిగింది. బాధిత రైతు డాకని శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పశువుల కోసం రెండు ట్రాక్టర్ల గడ్డిని పొలం వద్ద నిల్వచేయగా, గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం సాయం చేయాలని ఆయన కోరాడు.

◆ **వజ్రోత్సవ కవి సమ్మేళన ఆహ్వానం**

హుస్నాబాద్: ప్రభుత్వ పాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే మన బడి వజ్రోత్సవాల సప్తాహంలో భాగంగా ఏప్రిల్ 25న కవి సమ్మేళనం–సదస్సు నిర్వహించనున్నట్లు కవి సమ్మేళనం, సదస్సు కన్వీనర్ అన్నవరం దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. పాల్గొనే వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీలోగా మంచి కవిత రాసి పంపాలని, 25వ తేదీన దానిని ముద్రించి ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

◆ **నేడు ఎమ్మెల్యే పర్యటన**

కొమురవెల్లి(సిద్దిపేట): నేడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ గీస భిక్షపతి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి పాత కమాన్ నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి, 38 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

◆ **ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి**

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని జగదేవ్‌పూర్ కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అన్నారు. సోమవారం పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్ప పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించారు.

◆ **సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులను కష్టపడి చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్ అన్నారు. క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిన్నింటి కిష్టారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మహేందర్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల లింగారెడ్డిపల్లిలో సోమవారం పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి, పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు అందజేశారు.

◆ **పరీక్ష సామగ్రి పంపిణీ**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో సోమవారం శ్రీరామ క్లబ్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గీతాదేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

◆ **డ్రంకెన్ డ్రైవ్‌లో 22మందికి జరిమానా**

సిద్దిపేటకమాన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఐదు రోజుల క్రితం తమ సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ 22 మంది పట్టుబడ్డారు. వారిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా విచారణ జరిపిన జడ్జి వారికి రూ.49,000 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

◆ **రైతులకు పరిహారమివ్వాలి**

బెజ్జంకి(సిద్దిపేట): ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను గుర్తించి ప్రతీ ఎకరాకు పరిహారమందించాలని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఆర్టీఐ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శానగొండ శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ రాజయ్యకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాల్లో పంటలు నష్ట పోయిన రైతులను గుర్తించి జీపీలలో జాబితాను అంటించాలన్నారు. ప్రతి ఎకరాకు 30వేల రూపాయల పరిహారమివ్వాలని డిమాండ్ చేశారు.

◆ **పరామర్శ**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మాజీ ఎంపీటీసీ పాల్కంపల్లి యాదగిరి సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ ర్యాగల్ల సుగుణ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రవిందర్, తహసీల్దార్లు రామేశ్వర్, ఆశాజ్యోతి, ఎంపీడీఓ రాంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం**

మిరుదొడ్డి(దుబ్బాక): నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం లాంటిదని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్టాపూర్ సర్పంచ్ రాజు, అక్బర్‌పేట–భూంపల్లి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, వార్డు సభ్యులు నర్సింహులు, స్వామి, అబ్బుల బాలాగౌడ్, బీఆర్‌ఎస్‌వీ యూత్ అధ్యక్షుడు నరేశ్, నాయకులు నర్సింహులు, రాజమల్లయ్య పాల్గొన్నారు.

◆ **శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని సీతారామ ఉమామహేశ్వరాలయంలో భగవద్గీత నేర్చుకునేందుకు శిక్షణ ఇస్తున్నట్లు ఆలయ భక్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయానికి వచ్చిన విద్యార్థులతో పాటు భక్తులకు చాడ నందబాలశర్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతీ శనివారం సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు శిక్షణ కొనసాగిస్తామని, చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

◆ **రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

బెజ్జంకి(సిద్దిపేట): రెడ్డి కార్పొరేషన్ సాధనకు ఏప్రిల్ 11వ తేదీన సిద్దిపేటలో నిరసన దీక్ష చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బెజ్జంకితో పాటు గాగిళ్లాపూర్, వీరాపూర్, గుగ్గిల్ల, తిమ్మాయపల్లె గ్రామాల్లో సోమవారం దీక్ష పోస్టర్‌లను ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘం గౌరవ అధ్యక్షుడు లింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శశికళరెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాంచంద్రారెడ్డి, ఉమరెడ్డి, పద్మరెడ్డిలి, లింగారెడ్డి పాల్గొన్నారు.

మా గ్రామాలను హుస్నాబాద్‌లో కలపాలి

సర్పంచ్‌ల ఏకగ్రీవ తీర్మానం



తీర్మాన కాపీలను అందజేస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పోతారం(జే), ధర్మారం, మసిరెడ్డితండా, నందారం, కపూర్‌నాయక్‌తండా గ్రామాల సర్పంచ్‌లు తమ గ్రామాలను హుస్నాబాద్‌లో కలపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీపీ భర్త, మాజీ జెడ్పీటీసీ మాలోతు బీలునాయక్‌కు ఈ తీర్మాన కాపీలను అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఈ ఐదు గ్రామాలు అక్కన్నపేట మండలానికి సుమారుగా 20కిలో మీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. అదే విధంగా కొన్ని గ్రామాల నుంచి సరైన రోడ్డు, బస్సు సౌకర్యాలు కూడా లేదన్నారు. అక్కన్నపేట మండలం ఏర్పాటైన మొదటి నుంచి తాము వ్యతిరేకిస్తూ వస్తున్నామని, మమ్మల్ని కాదని అక్కన్నపేట మండలానికి దగ్గరగా ఉన్న గ్రామాలను సైతం హుస్నాబాద్‌లో విలీనం చేయబోనున్నట్లు గెజిట్ విడుదల కావడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా పున:పరిశీలించి అక్కన్నపేట మండలానికి దూరంగా ఉన్నటువంటి గ్రామాలను మాత్రమే విలీనం చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లింగాల ఎల్లయ్య, బీఆర్‌ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కరివేద నరేందర్‌రెడ్డి, నాయకులు భానోతు భాస్కర్‌నాయక్, మాలోతు సత్యంనాయక్, మోహన్‌నాయక్, బండి కుమార్, జాటోతు రవి, రాజునాయక్, కూస మధూకర్‌రెడ్డి, అజ్మీర తిరుపతినాయక్, జగ్గారెడ్డి, మాలోతు జగన్ నాయక్, బాల్‌రాజు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



జబ్బాపూర్ శిబిరంలో వృద్ధురాలికి అద్దాలు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్లారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి అద్దాలతో పాటు శస్త్రచికిత్సలు అవసరమున్న వారిని గుర్తించి ఉచితంగా చేస్తారన్నారు. కంటి వెలుగుతో నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ బాలయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హరీశ్, వైద్యులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): అంధత్వ నివారణకు కంటివెలుగు కార్యక్రమం దోహదపడుతుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం వర్గల్ మండలం జబ్బాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, ఎంపీటీసీ శ్యామల, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వాపూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి, కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణిశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ గణేష్‌రెడ్డిలు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళితో కలిసి ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కొండపాక మండల సమావేశంలో ఎంపీపీ సుగుణ



మాట్లాడుతున్న ఎంపీపీ సుగుణ

కొండపాక(గజ్వేల్): గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొండపాకలోని రైతువేదిక భవనంలో ఎంపీపీ ర్యాగల్ల సుగుణ అధ్యక్షతన సోమవారం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. అకాల వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిణికి ఎంపీపీ ఉపాధ్యక్షుడు దేవి రవీందర్ సూచించారు. అదేవిధంగా లకుడారంలో ఇష్టానుసారంగా మురికి కాల్వను ధ్వంసం చేసినా పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ కానీ పట్టించుకోకపోవడం దారుణమంటూ ఆయన సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి సరఫరా అయ్యే త్రీఫేజ్ విద్యుత్‌లో కోతలు ఉండకుండా చూసుకోవాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సాయిబాబ సభ దృష్టికి తీసుకొచ్చారు. వెలికట్ట క్రాస్ రోడ్డు నుంచి హైదరాబాద్, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ తదితర పట్టణాలకు నిత్యం వందలాది మంది జనం గుమిగూడుతారని మినీ బస్టాండ్‌తో పాటు మరుగుదొడ్డి నిర్మించేలా చూడాలని సర్పంచ్ అమ్ముల రమేశ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుగుణ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు చూసుకోవాలన్నారు. అనంతరం కుకునూరుపల్లి మాజీ ఎంపీటీసీ పాల్కంపల్లి యాదగిరి మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ దుర్గయ్య, ఎంపీటీసీలు బాలాజీ, అనుసూయ, లక్ష్మి, పత్తి ఆంజనేయులు, యాదగిరి, కొండపాక, కుకునూరుపల్లి మండలాల తహసీల్దార్లు రావేశ్వర్, ఆశాజ్యోతి, ఎంపీడీఓ రాంరెడ్డి, ఎంపీఓ వీరరాజు, ఐకేపీ, విద్యుత్, పంచాయతీ రాజ్‌శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఏఈలు శ్రీనివాస్, సత్తయ్య, తిరుపతిరెడ్డి, భూపతి, వైద్యులు శ్రీధర్, బల్‌బీర్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ



అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్, మోటార్ వాహనాల చట్టాలు, రోడ్డు ప్రమాదాలకు నివారణకు తీసుకోవాల్సి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవడంతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ప్రతి వ్యక్తి హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ర్యాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా, డాక్యుమెంట్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి ఈ–చలాన్‌ల ద్వారా ఫైన్‌లు వేస్తామన్నారు. రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయొద్దన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, సిగ్నల్స్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గీతాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.